రాణీ రూపాయి

[కథ]

శ్రీ జి. వి. జి. కృష్ణమూర్తి

ఎంత ప్రయత్నించినా, ఎందరికొట్లు పట్టుకొన్నా, యీసారి మూ.త్రం కామయ్య రిజిస్టరుకు తప్పింది కాదు. మొదటిసారి యెల్లాగో మీసాలకు రంగు పూసుకోగల్గేడు. తన ఉద్యోగ కాలంలో రెండు చేతులూ - ధర్మ మార్గాన్నో తదితర మార్గాన్నో - నవమార్జించి రిజిస్టరయ్యేవరికి ఇనప్పెట్టెలో ఒక 'ల'కారం దాచుకోలేక. ఇది స్వాస్థితం. పితార్జితం. ఇంకో లకు పైగా వుంటుంది. ఇది చాలా మట్టుకు స్థిరాస్తి. కామయ్యకుమాత్రం తన సంపాదన తృప్తి కల్గించలేకపోయింది. భార్య లక్ష్మమ్మ - ఒకటోరకం పిసినిగొట్టు. అసలు ఆమెపిసినిగొట్టుతనమే భర్త కన్నీ అతగాడిని తన జీవితకాలంలో సుఖపైనబట్టా, కడుపునిండా తిండీ అనభవించనుండా చేశాయంటే అతిశయోక్తి కాదు. ఆపంపకు శిద్ధపకూ దానధర్మ అంటే అర్థంకాని — అర్థంలేని మాటలు!

వారికి పిల్లలు లేరు. ఆ చింతకూడా లేదు. లక్ష్మమ్మకుమాత్రం గుంపాయనూది రాణీగారిబొమ్మకంటే ప్రేమపాత్రమైన దింకొకటి లేదు. ఆమె హృదయంలో ఆ బొమ్మ హత్తుకుపోయి జీవితాంతం నిల్చిపోయింది. ఆప్రేమలో నూరవ వంతైనా కామయ్యయొద్ద చూపలేకపోయింది. రాణీ రూపాయల్ని చూడ్డంలోనూ, లెక్కపెట్టడంలోనూ ఆమె అపరిమిత నందం పొందేది. అరూపాయను మార్చడమంటే ఆమె మనస్సు సగం చచ్చేది.

రిజిస్టైన రెండు పెట్లలోనే ఆ లెంగచేతనే కృశించి కృశించి కామయ్య కిళ్ళీ బిరుదాంకితుండయ్యె. తనకున్న యీ పదార్థి భార్యపేర ఇనవరకే రాశాడు. దూరదృష్టి కలవాడు.

అంత్యక్రియలన్నీ సులువుగా స్వల్పధనంతోనే జరిగిపోయాయి. పరామర్శకు వచ్చిన బంధువులంతా యెంతో చెప్పినా, వోపెద్దింటి కుర్రాణ్ణి పెంచుకోమని, లాభం లేకపోయింది. "అమ్మో! పిల్లవాణ్ణి పెంచుకుంటే వాడినిగురించి ఎంత అనవసరపుఖర్చు చెయ్యాలి! వాడి బట్టలకనీ, బొమ్మలకనీ, యింకా... వాడితిండికో!? తీరా పెంచి పెద్దవాడిని చేశాక, వాడు తాను చెప్పినట్లు విని తనను సుఖపెడతాడని యెక్కడుంది. ఆస్తికి 'కరారాదారు' చుట్టేరకం కాకూడదూ." ఇవే లక్ష్మమ్మ తలంపులు.

మొదటు 'మారీ' మనగానే యింట్లోవున్న వొక్క పనిమనిషినీ మాన్పించి నెలకు పావలా ఖర్చు తగ్గించుకుంది. చాకలిఖర్చు కూడా తగ్గించింది. కేశఖండనం కాలేదు కాబట్టి ఆ ఖర్చు కూడా లేదు. బట్టలు స్వయంగా యింటిదగ్గరే వుతుకుంటుంది. ఆమెపిసినిగొట్టుతనం ఇప్పుడు మరీ ఎక్కువైంది. ఇంట్లో అన్నీ కూరగాయల పొరులుపెట్టి బజారుపని తగ్గించుకొని ఎప్పుడూ యింట్లోనే యినప్పెట్టెకు కాపలాగుంటుంది. ఆమె హృదయంలో యిప్పుడు రాణీబొమ్మ మరీఘాటుగా హత్తుకుపోయింది.

ఇల్లాగే కొన్ని సంవత్సరాలు గడచేయు లక్ష్మమ్మ జీవితకాలంలో నిర్వికేపంగా.

ఆవేళ, భోజనం కాగానే యింటితలుపులన్నీ మామూలుప్రకారం భద్రంగా తాళాలుచేసి జీవనరండాలో నిలబడి ఎదురింటివిడితో బాతాఖానీ మొదలుపెట్టింది. అప్పుడే వోముష్టిపిల్ల లచ్చమ్మగారింటికి వచ్చి వకరినూట లుక్కరికి వినిపించకుండా అరవటం మొదలుపెట్టింది. లచ్చమ్మకు మొదట చాలాకోపం వచ్చి కసరింది; కాని ఆపిల్ల వెళ్లిపోడానికి పక్కన తిరిగేసరికి లచ్చమ్మ కామె చిరపరిచితురాలుగనిపించి, నిత్యం తాను చూస్తున్న మొఖంలాగున తోచింది, ఆ అమ్మాయి ఆపిధ రావడం అదే మొదటిసారైనా. లక్ష్మమ్మ కామెపై అకారణమైన ప్రేమ జనించింది. ఆమె నెక్కడ చూసింది, ఆమెపై తనకు గల్గిన ప్రేమకు కారణం ఆమెకు తెలవదనాశెదాకా తెలిసిందికాదు.

వెంటనే ఆ ముష్టిపిల్లను వనకకు పిలిచి ఇంట్లోకి తీసుకుపోయింది, ఎదురింటావిడ కపనిమీతాశ్చర్యం కల్గిస్తూ. "నీపేరేమిటి?" లక్ష్మమ్మ మొదటిప్రశ్న ఆ చిన్నపుపిల్లకు "చంద్ర" సమాధానం. "నీకు తలిదండ్రులు గాని మరెవరైనా బంధువులుగాని వున్నారా?" "వాళ్లంతా వుంటే నాకీగతేం? కాని మాతలిదండ్రులు చనిపోయేముందు నాకీదారి చూపి మరీ చనిపోయారు" "అయితే నిన్ను పెంచుకుంటా, నాదగ్గరుంటావా?" కన్నీ సమాధాన మిచ్చేయి ఆనందాశ్రువులతో. కృతజ్ఞత వలబుచ్చటానికైనా నోటంట మాటరాలేదు. వెంటనే చిన్నపుపోలికి శలువు దొరికింది. లక్ష్మమ్మ మళ్లీ త్వరగా వంట చేసి చంద్రానికి కడుపునిండా అన్నం పెట్టింది.

ఆవేళనుంచీ చంద్ర లక్ష్మమ్మగారింట్లోనే వుండిపోయింది. లక్ష్మమ్మకూడా ఆమెను ప్రాణప్రదంగా చూసుకుంటూ ఆ మెకోసం ఎంత ఖర్చుకైనా వెనుదీయకుండా ఆవూరి వారందరికీ ఆశ్చర్యం కల్గించసాగింది. ఆమెకు తనే స్వయంగా వొళ్లుతోమి నీళ్లుపోస్తుంది. జడల్లో పువ్వులు ముడుస్తుంది. రోజుకో సిల్కుగౌను, 'స్కూ'లకు, పాదర్లకు, వాపనకూ వెళుతూ వారింట్లో స్థానం మొచ్చింది. ఎవరైనా, "ఏమమ్మా! ఏమంచిపిల్లవాణ్ణైనా పెంచుకోక బిచ్చపుపిల్లను చేరదీశావే" మని నిర్మొగమాటంగా అడిగితే, తాపీగా చిరునవ్వుతో సమాధానమిచ్చేది, "ఏదో, కాలమహత్మ్యం! నా కామె పైన అశాశ్వతంగా ప్రేమజనించింది. అదిగాక, వున్నవాళ్లూ ఉన్నవాళ్లనే మేపి, లేనివాళ్లూ వున్నవాళ్లనే మేపితే ఎల్లాగమ్మా!!" అని నీతులుగరిపేది, ఎప్పుడూ దానాలుచేసేదానిలాగ.

చంద్ర సహజంగా బుద్ధిమంతురాలు కావడంచేత పదిహేనోయేడొచ్చేసరికల్లా సంపర్కతాంధ్రాల్లోనేగాక, సంగీతంలోకూడా ప్రవీణురా లనిపించుకుంది. బళ్లోకి పంపడం యిష్టంలేక యిన్నీ ఇంటిదగ్గరే చెప్పించింది. చంద్రానికి పదహేనేళ్లూ నిండగానే శాస్త్రి వేలు ఖర్చుపెట్టి మహావైభవంతో పెళ్లి చేసింది. పెళ్లి, మనుసడుపులు, ఇంకా తదితర వల్లరసరదాలు అన్నీ చలాకీగా అధికసంతోషంతో జరిపించింది లక్ష్మమ్మ. అల్లుడొక లక్షాధికారి, పైగా వోపెద్దమల్లుకు ప్రాప్రయిటరు. కాని పెళ్లికూడాలి డంతా తగ్గిపోయిన తర్వాత స్ఫురించిం దామెకు, చంద్రాన్ని వదలిపెట్టి వుండాల్సిన కాలం వచ్చిందని. తానింత మోహర్బానీగా పెళ్లిచేసి అల్లుడింట్లో చంద్రతోపాటు వుండలేగు. చంద్ర దగ్గరలేకపోతే బతకనూ లేదు. తా నామె నొక బీదవాని కిచ్చివుంటే అల్లుణ్ణి ఇల్లరికం వుంచుకొని వుండేది... ఛీ! ఇంతగారాబంగా పెంచి పెళ్లాన్ని పోషించ లేనివాడికా కట్టబెట్టడం తన ముద్దులచంద్రాన్ని. కాని ఆమెను వదలి ఉండాలన్న బెంగ ఆమె నను క్షణం పీడించి పదిహేనురోజులలో ప్రాణం మీదకు తీసుకు వచ్చింది. డాక్టరు ఎన్ని మందులు పోసినా ఎల్లింది కా దా రోగం. మనోవ్యాధికి మందులేదుగా— ఆవేళ సాయంత్రం డాక్టరు వచ్చి చూసి, పెదవి విరస్తూ రహస్యంగా చంద్రంతో చెప్పేరు ఆ రాత్రి ఆమె బ్రతకడం కష్టమని. ఆ వార్త చెవిని పడగానే వొక్కసారి చంద్రం కరిగి నీరైపోయింది గుభుంతో. కాని ఎల్లాగో కష్టపడి తన గుభుంతన్ని దిగమింగుకొని వెళ్లి రోగిపక్కమీద కూర్చుంది.

గదిలోని టెడ్‌లాంపు లైటు వెల్తురులో పార్శ్వముఖంగా తన ప్రక్కనే కూర్చున్న చంద్రం లక్ష్మమ్మకు "Shadow picture" లాగ కనిపించింది. ఆ మె ఎందుకో దీర్ఘంగా తీక్షణంగా చంద్ర నేపు చూసింది తారా జువ్వకుమల్లే పెట్టం నా మకు తాను ఎందుకు చంద్రాన్ని ప్రేమించిందీ. వెంటనే తెలగడా క్రిందనుంచి తూపాయి— రాణీరూపాయి - తీసి దానివేళ్లు, చంద్రంముఖంచేతూ చూస్తూ ప్రాణాలు విడిచేసింది!

చక్కని తలకట్టు

భాగ్యములలో కెల్ల భాగ్యము మీ మెత్తని తల వెంట్రుకలను కేశవర్ధిని నుపయోగించి మీ ముఖ్యాలంకారముగా చేసికొనవచ్చును.

గడ్డము, ముక్కు మొదలు ముఖనిర్మాణము మార్చుటలేదుగాని కేశ కలాపమును మాత్రము, అజంతా చిత్తరువు లట్టు యథేచ్ఛగా చిత్రించుకొనవచ్చును.

ప్రతినిత్యము మీ అలంకరణమునందు, కేశవర్ధిని మీ కేశముల నలంకరించుటతో వారంభించుడు మీ శృంగారమునకు దోహద సంసంగ నిండు. లేజవ్వనమును మోహనమునను మీ కేశబంధమును కేశవర్ధిని బలమునిచ్చి పెంచును.

కేశవర్ధిని

నేడే మీకురులకు కేశవర్ధిని వాడుడు కురులను అందముగా పెంచి బలపర్చును.

కేశవర్ధిని	అణాలు	0-12-0
కేశవర్ధిని పాంపూ	,,	0-12-0
కేశవర్ధిని క్రీం	రూ.	1-0-0

ప్యాకింగు పోస్టేజీ అధికము.

వర్తకులందరికీ దొరుకును లేక

సౌత్ యిండియా కెమికల్స్,

1516, తిరువెంకటస్వామి రోడ్డు,

ఆర్. యస్. పురము - కోయంబత్తూరు.

త్యాగరాజులో పాశ్చాత్యసంగీతరీతులు

శ్రీ సుందర్రావు

జీవంతోఉన్న ఏకళైనా, సాహిత్యమైనా, సంస్థయినా యితర పద్ధతుల ప్రభావాలనుంచి పూర్తిగా తప్పించుకోలేదు. ప్రపంచంలో ఏ సంస్థ చరిత్రయైనా శోధపడుతుం దీవిషయం. దేన్నీ చారిత్రక దృష్టీ, విమర్శక దృష్టులతో చూడ్డానికలవాటుపడని పనాతనులు "నన్ను ముట్టుకోకు నామాలకాకి, అని మడికట్టుకు కూర్చున్నారు, యీ అంటరాని తనానికి లొంగిపోకుండా ధైర్యంతో ముందుపోగలిగినవారే ఆదర్శప్రాయులూ, విప్లవకారులూ అయ్యారు, అవుతారు ఏ సంస్థలోనైనా.

సృష్టీ, మార్పూ

కర్ణాటక సంగీతం 'అనాదిగా' 'అనంతంగా' 'స్వచ్ఛందంగా' మార్పేమీ లెందకండా, యితర విధానాల సంపర్కంలేకుండా ఉండిపోయిందనీ బహుశా అలాగే ఎల్లకాలం ఉండాలనీ, అలా ఉండకపోతే దానిలోని నిర్మలత్వం, 'సద్ధత్వాలు మలినమైపోతాయనీ కొందరి ఊహ. కాని సంగీత చరిత్ర, దానిలో ప్రస్తుతం పోకడలూ, నేడు ప్రతీకళా తొక్కుతూన్న నూతన మార్గాలనూ పరిశీలిస్తే వారి ఉద్దేశాలలోని నిర్జీవత్వమూ, వారి సంకుచితత్వమూ గోచరిస్తాయి- కర్ణాటక సంగీతంలోనే కాదు, ఏ సంగీతంలోనైనా నానాటికి సృష్టీ, మార్పూ, యితర పద్ధతుల ప్రభావాలూ కనుపిస్తుయి.

త్యాగరాజులో పాశ్చాత్యరీతులు

ఉదాహరణంగా కర్ణాటకసంగీతం తీసుకుందాం.—కర్ణాటక సంగీతం అనే సరికల్లా సంగీతం విన్న ప్రతివ్యక్తికీ త్యాగరాజు పేరు జ్ఞాపకంరాకపోదు. అసలు కర్ణాటక సంగీతం అంటే త్యాగయ్య కీర్తనలే అనుకునేవాళ్లుకూడా లేకపోలేదు. కాని, యీ తీవ్రమైన భక్తుకూ, యితరవిషయాల్లో పూర్వాచారపరాయణుకూ అయిన త్యాగరాజు, అతని వ్యక్తిత్వం వికసించిన సంగీతంలో మాత్రం 'ముల్లకంచెలు'తో కట్టేసిన పద్ధ వాదానికి లొంగిపోలేదన్న సంగతి చాలా తక్కువమందికి తెలుసు. అతడు శంకరాభరణంలో వ్రాసిన 'పాహిరామచంద్రా,' 'వరలీలా గానలోలా' అన్న కీర్తనలూ,' కుంతలవరాళిలోని 'శరశర సురై' సుపోషిశిలోని 'రమించువారెవరురా' అన్న కీర్తనలూ విన్నవారికి త్యాగరాజు పాశ్చాత్య సంగీతరీతుల్ని ఎంతచక్కగా కర్ణాటంలో వివరించినది తెలుస్తుంది. దానికి కారణం అతడు పాశ్చాత్య సంగీతాన్ని వయొలినుమీద మొదట నేర్చుకున్న బుబ్బస్వామి దీక్షితులను వినడమే. ఆ సంగీతం వినగానే అతనిలోని చక్కదనం గ్రహించగలిగాడు త్యాగరాజు. ఫలితంగా కర్ణాటకానికి అతడు ప్రసాదించిన పైకృతులు, సంగీత విషయంలో త్యాగరాజు దృష్టి జాతిమతభేదాలని దాటింది. వివిధచెయ్యడానికి అవకాశాలు తక్కువగా ఉన్న దేవగాంధారిని యితరులు ఓరచూపుచూసినా, త్యాగరాజు సుమారు పదిలక్షణాలని సృష్టించడంలో కూడా అతని విశాలదృష్టీ, అన్నివిధానాల్లోని సౌందర్యాన్ని గ్రహించగలిగే శక్తీ ఉండడమనే చెప్పాలి.

పాశ్చాత్య ప్రభావం

గాన చక్రవర్తి వీణ కుప్పయ్యగారు సంగీతకళలోని వివిధభాగాల్లో ప్రత్యేక ప్రావీణ్యం సంపాదించారు. అతడెప్పుడు మద్రాసు పోర్టులో జరుపుతూండే యూరపియను బ్యాండు మేళాల్ని వినేవాడు. వెంటనే పంగీత ప్రధానివనందున పాశ్చాత్య సంగీతంలోని సొగసుల్ని గ్రహించగలిగాడు. ఫలితంగా అతడువ్రాసిన పాటల్లోనూ సంగీతంలోనూ అక్కడక్కడ పాశ్చాత్య పోకడలు మనకు విశదంగా కనుపిస్తయి. అతడువ్రాసిన బిలహరిరాగం ఆదితాళవర్ణంలో చివర 'పాదరిసా' అని మొదలెట్టినదాంట్లో పాశ్చాత్యపు భావం స్ఫుటంగా కనుపిస్తుంది.

ముత్తుస్వామి దీక్షితులు

ముత్తుస్వామి దీక్షితులుకూడా పాశ్చాత్య సంగీతంలోని శిష్టతను గుర్తించాడు "God save the king" అన్న జేమన్ల్ పంక్తికు ప్రతిగా అతడు "సంతతకమ్ పాహిమాం" అన్న సాహిత్యాన్ని సృష్టించాడు. ఇతని సంగీతంలో పాశ్చాత్యమేకాదు తన కాశీవోయి హిందూస్థానీ విధానాన్ని నేర్చుకోవడం వల్ల అతనిలో హిందూస్థానీ పక్కీ కూడా అక్కడక్కడ గోచరిస్తుంది.

మానవత్వం తన విశ్వత్వాన్ని గుర్తిస్తూన్న రోజులు

ఇట్లాంటి విషయాలు ఇంకా చాలా ఉన్నాయి కర్ణాటక సంగీత చరిత్రలో.—పైగా, హిందూస్థానీ సంగీతంలో కూడా కర్ణాటక సంగీత ప్రభావం లేకపోలేదు. హిందూస్థానీ సంగీతజ్ఞుడైన అనూరాధపౌడువాలు (1650 A D) మాస్టీ అతడు కర్ణాటకంలోని రామామాత్యుణ్ణీ (1550. A. D) సోమనాథుణ్ణీ (1619. A. D) చక్కగా అవగాహన చేసుకుని వారి వ్రాతలవల్ల ఎంతో లాభంపొందినట్లు కనపడుతుంది.—ఇది పూర్వచరిత్ర. కొన్ని వందల ఏండ్ల క్రిందటిసంగతులు వేటి రేకెత్తుగులు, గ్రామఫోన్లూ, రాకపోకల సౌకర్యమూ లేనప్పుడూ, సంఘంలో సనాతన కట్టుబాట్లు తూండడం, వారుకూడా వెంకటముఖదం ప్రదాయం లాంటి మేళకర్త సంప్రదాయాన్ని ఏర్పరుచుటలో ప్రయత్నించడాల్లోని మన సంగీతప్రభావం వారిపై కనపడుతోంది.—పాశ్చాత్యసంగీతం కూడా ఇటీవల మెలాడీ విధానాన్ని (Malody)అక్కడక్కడ అవలంబించడం అనుపడుతున్నాది" అని చెప్పారు శ్రీ సుబ్బారావుగారు - ప్రస్తుత సుప్రసిద్ధ సంగీతజ్ఞుల పోకడల్లో యీ విశాలత్వం స్ఫుటంగా గోచరిస్తుంది.

అనేకం

ఇక—భారతీ కుసు గీతంలో గల సంసంపర్కతుల్లోని వైవిధ్యత ఎవరూ ప్రశ్నించలేనివిషయం. సప్తస్వరాలపేరూ మనకీ హిందూస్థానీవారికీ పాణిణి నుంచీ ఒకటే అయివస్తున్నాయి. రెండూ కూడా భరతుడి నాట్యశాస్త్రం, శార్ఙ్గదేవుడి సంగీతరత్నాకరాల్లో అవలంబిస్తయి. అయితే ఉత్తరంలో హెచ్చుగా పెరిగ్యను, కొద్దికొద్దిగా అరేబియా దేశప్రభావాలు విస్తరించడంవల్ల, మన కట్లాంటి సంపర్కం లేకపోవడంవల్లా రెండూ రెండు ప్రత్యేకవ్యక్తిత్వాల్ని పొంది వృద్ధిపొందినయి అంచేతే యిప్పుడొకదాల్లోంచి మరోటి అవగాహన చేసుకోవలసిన విషయాలూ, రీతులూ, అవకాశాలూ అనేకం ఉన్నాయి.

మరోవిధానంవల్ల లాభం

కళా, సంస్కృతీ, విజ్ఞానం, సభ్యతా ఒకరిసొత్తు కావు. అవి మానవుడియొక్క సాముదాయకమైన ఉమ్మడి ఆస్తి. కనుక ఓ విధానంలోంచి మరోవిధానం లాభం పొందడానికి ప్రతీవిధానానికీ, హక్కుంది.—బాగ్యతా ఉంది. ప్రపంచపురోభివృద్ధికి మార్గం యిందులోనే ఉన్నాది.—

సంకుచితత్వాన్ని తొలిగించి విశాలత్వం

సంగీతానికి పర్వతాలని కదిలించే శక్తీ, శిలలని ద్రవింపజేసేశక్తీ ఉన్నాయని చెపుతారు.—దానిభావం మనమర్థంచేసుకోవాలి. అదేమ టంటే - అవాదిగా ఏర్పడిన సంకుచితత్వాన్ని తొలగించి మానవత్వం యొక్క విశ్వత్వం నిరూపించడానికి సంగీతం చాలా తోడ్పడగలదని నిరూపించడమే.

అరికట్టవలసిన వెల్లువ

'మనదిమనం అసహ్యించుకోరాదు'

శ్రీమతి రాజామణి

ఈరోజుక్రింద చాలామంది వారి అభిప్రాయాలను వెల్లడించారు. నా మట్టుకు అంతగా ముంచుకుకస్తున్న వెల్లువయేటూ కనిపించలేదు. ప్రజాబాహుళ్యాన్ని యెక్కువగా ఆకర్షించే సినీమాపాటలలో మాత్రం హిందూస్థానీకలయిక యెక్కువగా కనిపిస్తోంది. కాని కర్ణాటకమును దాని పునాదిని యేవిధముగాను కదలించలేదు. కొన్ని కంపెనీలవారు ఈవిషయమును గుర్తించినప్పటికీ, యింకాఈపొంగు విశేషముగానేవుంది. వారు హిందూస్థానీరాగములతో క్రొత్త ట్యూన్‌సును తయారుచేయరు, లేదా మన పల్లెటూరి పదులను పునర్జీవింపించరు. శుద్ధముగా హిందుస్థాని సినీమాలలో పాడినపాటలకు తెలుగుసాహిత్యం తగిలించడం,పూర్తిగా కాపీకొట్టడం. ఇది మన చేదుఅభిరుచుల్ని వెల్లడిస్తుంది. మనవిజ్ఞానమునకు యేవిధముగాను సహాయకారి కాదు. జనసామాన్యుడు రుచియనువిధానానికి సంగీతముయొక్క ఘనతను తగ్గించకుండా, ప్రజలే సంగీతరీత్యా విద్యాధికాసమును పొందుటకు చూడవలెను. ఇది మన పురోభివృద్ధికి చాలా అవసరం.

శాస్త్రిగారు, కుమారస్వామిగారు కర్ణాటకము, హిందూస్థానీసంగీతములను వేరువేరుగా విని, వారు విన్న దేసంగీతమని అందుచేత అదే గొప్పదైతీరాలి అంటూన్నారు. వీరి చెవులు గ్రహించగలిగిందే పూర్తియైన సంగీతమా? లేక దానికిలోతుపుందా? ఈలోతు నగ్రహించుటకు గాయకునకేగాక, వినువారికి కూడా శాస్త్రము చాలా అవసరం ఒకనర్తకి పట్టు ముద్రలు, వేరు వేరు దైవములను మెప్పించు శరీరపురువులు, యివి తెలియాలంటే నాట్యశాస్త్రంతో పరిచయం వుండాలి. అలాగే అజంతా, బెంగాలి, యితర ఆర్టుస్కూళ్ల యొక్క 'టెక్నిక్' తెలియాలంటే వారి వారి శాస్త్రములతో పరిచయంవుండాలి. అంతవరకు యెవరికీగాని వొకకళను నిరసించుటకు స్వాతంత్ర్యము లేదు.

మనది మనం అసహ్యించుకోడం ఏమిటీ?

కుమారస్వామిగారికి కర్ణాటక మేమీ బాగుండగుట. అంతా పూర్తిగా హిందుస్థానీగా మార్చేయుమన్నారు తోడలు బాదుకోడం ఒక్కటేమైతే లేకపోయేదా? పిన్నస్వామే? తారస్థాయి పేరుని అరవడంలో వాగసు లేకపోతే తీగ, ఫిడేలు మొదలుపనాద్యములు విన్నస్వరకూడా కర్ణాటకములోని సొంపు కొంచెమైనా అవగాహన కోరేరు. మన పడడం, పాడవలంగములు భాషాంగరాగములు కర్ణాటకము వృద్ధి పొందుతూనే వుంది. భరతమునినాటికి చేటికి మారి చాలా వృద్ధి పొందింది. ఈమార్పు దిట్టమైన సంగీతకారుల వల్ల వస్తూవుంటుంది. ఇది వొకరితీవితకాలములో సత్తరించలేనిది. మనకు యిప్పుడు కావలసింది ధ్యానం వెంకటస్వామిగారివంటి ప్రత్యేకవ్యక్తులు. మన ముఖ్యమైనపని వారిని వుత్సాహపరచుట. గాయకుడు మాత్రము తన కర్ణాటకసంప్రదాయమును అనుసరించినమీదటే తన స్వాతంత్ర్యమును ప్రదర్శించాలన్నమాట సత్యమనుకోవలెను.

నాకు మనసంగీతవిషయంలో వొకముగ్ధభావం కనిపిస్తోంది. దానిలోతు గ్రహించమంటుంది. హిందుస్థాని సంగీతము తనను విషమనట్లు గొప్ప స్పృతినాదంతో ముంచుకువస్తుంది. హిందుస్థానీవారి శారీరాలు అతిగంభీరములు. సునాయాసముగా మంద్ర మధ్యతారస్థాయిలు గిర్రున తిరిగివస్తాయి. శ్రుతినైతే మనం అలవరచుకోవచ్చుగాని, మనకి వారిశారీరాలలాంటివి రావాలంటే చాలా సాధన అవసరం.

నేను కోరేదేమిటంటే

1. తెలుగుసినీమాలలో మనదేశభాషలకు అనుకూలమైన వాతావరణం కల్పించేట్లుగా మద్రాసులో యిప్పటికీ పాడుకుంటూన్న జానపదాల్ని పరిశీలించి అనువైన వరుసల్ని "ట్యూన్ సు"ను వాడాలి; హిందీ చిత్రాల్లో 'ట్యూన్ సు'ను కాపీ చెయ్యడం ఆక్షేపించాలి.

2. వాఙ్మయము, చిత్రలేఖనము, శిల్పము మొదలైన కళలవలె సంగీతమీద లిఖించిన గాని, రాతిమీద నెక్కించగాని స్థిరమైన రూపమిచ్చి శాశ్వతంగా వుంచడానికి మన సంగతము వీలుపడుగు గనక, కర్ణాటకసంగీతము యొక్క ప్రత్యేకతను జాగ్రత్తగా కాపాడవలసిన బాధ్యతి మనమీద వుంది.

3 సంగీతకళ సజీవమైనది. క్రొత్తభావాలు, క్రొత్తరుచులు క్రొత్త అవసరాలు కళలో క్రొత్తమార్పుల్ని కోరుతాయి. క్రొత్త త్రోవలు త్రొక్కి వుత్సాహవంతులు సృష్టించే సంగీతాన్ని 'ఆధునిక సంగీతం' "నవీనం" ఘనానా వారి "స్కూల్సు" అని ప్రత్యేక పేర్లతో ప్రచారంలోకి తీసుకురావాలి.

కర్ణాటకము వృద్ధి పొందుతూనే వుంది. భరతమునినాటికి చేటికి మారి చాలా వృద్ధి పొందింది. ఈమార్పు దిట్టమైన సంగీతకారుల వల్ల వస్తూవుంటుంది. ఇది వొకరితీవితకాలములో సత్తరించలేనిది. మనకు యిప్పుడు కావలసింది ధ్యానం వెంకటస్వామిగారివంటి ప్రత్యేకవ్యక్తులు. మన ముఖ్యమైనపని వారిని వుత్సాహపరచుట. గాయకుడు మాత్రము తన కర్ణాటకసంప్రదాయమును అనుసరించినమీదటే తన స్వాతంత్ర్యమును ప్రదర్శించాలన్నమాట సత్యమనుకోవలెను.

నాకు మనసంగీతవిషయంలో వొకముగ్ధభావం కనిపిస్తోంది. దానిలోతు గ్రహించమంటుంది. హిందుస్థాని సంగీతము తనను విషమనట్లు గొప్ప స్పృతినాదంతో ముంచుకువస్తుంది. హిందుస్థానీవారి శారీరాలు అతిగంభీరములు. సునాయాసముగా మంద్ర మధ్యతారస్థాయిలు గిర్రున తిరిగివస్తాయి. శ్రుతినైతే మనం అలవరచుకోవచ్చుగాని, మనకి వారిశారీరాలలాంటివి రావాలంటే చాలా సాధన అవసరం.

నేను కోరేదేమిటంటే

1. తెలుగుసినీమాలలో మనదేశభాషలకు అనుకూలమైన వాతావరణం కల్పించేట్లుగా మద్రాసులో యిప్పటికీ పాడుకుంటూన్న జానపదాల్ని పరిశీలించి అనువైన వరుసల్ని "ట్యూన్ సు"ను వాడాలి; హిందీ చిత్రాల్లో 'ట్యూన్ సు'ను కాపీ చెయ్యడం ఆక్షేపించాలి.

2. వాఙ్మయము, చిత్రలేఖనము, శిల్పము మొదలైన కళలవలె సంగీతమీద లిఖించిగాని, రాతిమీద నెక్కించగాని స్థిరమైన రూపమిచ్చి శాశ్వతంగా వుంచడానికి మన సంగతము వీలుపడుగు గనక, కర్ణాటకసంగీతము యొక్క ప్రత్యేకతను జాగ్రత్తగా కాపాడవలసిన బాధ్యతి మనమీద వుంది.

3 సంగీతకళ సజీవమైనది. క్రొత్తభావాలు, క్రొత్తరుచులు క్రొత్త అవసరాలు కళలో క్రొత్తమార్పుల్ని కోరుతాయి. క్రొత్త త్రోవలు త్రొక్కి వుత్సాహవంతులు సృష్టించే సంగీతాన్ని 'ఆధునిక సంగీతం' "నవీనం" ఘనానా వారి "స్కూల్సు" అని ప్రత్యేక పేర్లతో ప్రచారంలోకి తీసుకురావాలి.

కుష్టు, బొల్లి వగైరా

మేహవాచ్చలు, సెగ, పవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము, జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

గృహవైద్యం

ఒక ఆయుర్వేద వైద్యుడు

ఉబ్బసం

ఈ జబ్బురావడానికి ప్రత్యేకంగా ఓకారణం అంటూ కనబడదు కొంతమందికి ఆనవాయిగా వస్తుంది. మలేరియాతోగాని సూటా మీహాలతోగాని బాధపడ్డవాళ్లకి కొందరికి వస్తుంది. ఒ హీనులలో కొందరికి వస్తుంది. చిన్నపిల్లలకు పొంగుపొయ్యినప్పుడూ, కొరింతదగ్గు పొయ్యినప్పుడూ చర్మవ్యాధులు నిమ్ములించిన తరువాతా కొందరికి వస్తుంది. ముక్కుల్లోగాని, గొంతుకలోగాని దుర్వాసం పెరిగినప్పుడు కొందరికి వస్తుంది. యీ కారణాలవల్ల వ్యాధి అంతర్గతం అవుతుంది.

ఆయాసం

ఒక్కొక్క కారణంవల్ల ఒక్కొక్కరికి ఆయాసం వస్తూంటుంది. (1) శీతోష్ణస్థితి మార్పువల్ల (2) నీటి మార్పువల్ల (3) పడని పదార్థాలు తినడంవల్ల, (4) అతిగా తినడంవల్ల (5) యెక్కువగా పరిశ్రమ చేయడంవల్ల ఆయాసం వస్తూంటుంది.

సూచనలు

ఆయాసం రావడానికి ముందు కొన్ని సూచనలు కనబడతాయి. అవి అందరికీ ఒకేరీతిగా వుండవు. అతిగా తుమ్ములుగా రావడం, ముక్కులు నీళ్లోడడం,కంఠం చెమటపట్టడం, అతిగా మూత్రం జారీకావడం, తలచుట్టూ చెమటపోయడం, విరేచనాలు కావడం.

ఆయాసం రాత్రివేళ వస్తుంది. రోగి ఆయాసంతో నిద్రలోంచి లేస్తాడు. ఛాతీబిగపట్టినట్టుంటుంది. శ్వాస ఆడదు. రోగిముందుకు వంగి కూర్చునేవుంటాడు. యిలా రెండుమూడుగంటలు ఉంతరువాత దగ్గువచ్చి కళ్లె పడుతుంది. ఆయాసం తగ్గిపోతుంది. సుఖంగా నిద్రిస్తాడు. నీరూ నురుగూ కలిసి పట్టుంటుంది కళ్లె.

ముక్కులోగాని గొంతుకలో దుర్వాసం పెరిగిందానిద్వారా ప్రత్యేకచికిత్స చేయాలి.

శరీరానికి సరిపోయే శీతోష్ణస్థితిగల ప్రదేశాల్లో నివసించాలి. రోజే ఆహారం మితంగాను తేలికగా అరిగేదిగానూ వుండాలి. పుష్టినిచ్చేదిగా వుండాలి. పడనిపదార్థములు మానాలి. ధారాళంగా మంచిగాలివచ్చే గదుల్లో పడుకోవాలి.

ఆ యాసవచ్చినప్పుడు యెండిన ఉమ్మెత్త ఆకులుగాని, ఎండిలిఆకులుగాని యెర్రని బొగ్గులమ్యాగా వత్తిపాగపెట్టి పీల్చితే ఆయాసం స్వల్పంలో తగ్గిపోతుంది. పకాలంలో తరుచిత్సా చేస్తే దిన్నమనంలోవచ్చిన ఉబ్బసం నయం అవుతుంది. పయస్సు సుమారునతరువాత వచ్చిన ఉబ్బసం కుదరడం కష్టం.

బ్రహ్మదండి విత్తులు నూనె నుంచి 5 బొట్లు గాకాదాల్చినఅరఖు 5 బొట్లు
తేనె ½ అవున్స

చొప్పున ఉదయం సాయంత్రం పుచ్చుకోవాలి.

బ్రహ్మదండి పిచ్చిపసురు బజారులో చొరక్కపోతే విత్తులు చెట్లనుంచి గులిపి తెచ్చి నూనె తీయవచ్చును. నూనె తీయలేని యెడల 15 లేక 20 గ్రైనులవిత్తులు నలగ్గొట్టి నీళ్లుపోసిమరి వడపోసి అది వుపయోగించుకోవచ్చును.

* * *

పిప్పలి (పిప్పళ్లు)

ఇవి ఒక సుల్మజాతికి చెందిన తీగెయొక్క ఫలములు. దీనియొక్క మూలమును, పిప్పళీ మూల మని యు లేక మోకియని యు వ్యవహరింపబడును. యిది రెండువిధము గ, (1) గజ పిప్పలీ (2) పిప్పలీ మని. యింకు రెండవదైయొక్క వ పిర్యవంశమయినది. Eng:— long Pepper.

Tam—పిప్పలి

కటురసము, మధురవిపాకము, ఉష్ణవీర్యము గలది. స్నిగ్ధ లఘు గుణములు కలది. రసాయనములలో అగ్రగణ్యమయినది. వీర్యవృద్ధిని గలుగజేయును. అగ్నిని చక్కపరచును. పచ్చిపిప్పళ్లు పిత్తమును శమింపజేసి, కఫమును వృద్ధిచేయును.

మోతాదు

దీనిమోతాదు 15 గ్రైనులు మొదలు 60 గ్రైనులవరకు.

ప్రయోగములు

1 పిప్పలీచూర్ణమును తేనెతో నేవించిన మ